తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
28 ఏప్రిల్ 2026
పేజీలు : 8



Follow :

# పథకం ఒకటే? లబ్ధి వేరొకరికి!

## అధికారుల నిర్లక్ష్యంతో పేద మహిళకు తీవ్ర అన్యాయం”

- అధికారుల నిర్లక్ష్యం వల్ల పథకం పక్కదారి
- సంక్షేమ పథకం పేరుతో పేద మహిళకు అన్యాయం
- నకిలీ పత్రాలతో ఇందిరమ్మ ఇల్లు లబ్ధి దోపిడి
- నకిలీ లబ్ధిదారులు సుఖంగా? అసలు బాధితురాలు కష్టాల్లో

**చింతకాని , ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించే సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాల్సినవి. కానీ కాగితాలపై మాత్రమే పారదర్శకత ఉండి, అమలులో మాత్రం అధికారుల దొల్లతనం, నిర్లక్ష్యం, అవినీతి కలిసివస్తే ఆ పథకాలు ఎలా పక్కదారి పడతాయో చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో వెలుగులోకి వచ్చిన ఘటన స్పష్టంగా చెబుతోంది.

నాగిలిగొండ గ్రామానికి చెందిన పామర్తి లక్ష్మీ తిరుపతమ్మ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. రోజూ కష్టపడి సంపాదించిన కొద్దిపాటి డబ్బుతో జీవనం సాగిస్తున్న ఆమెకు ప్రభుత్వం అందిస్తున్న గృహ లక్ష్మి పథకం ఒక పెద్ద ఆశగా కనిపించింది. దరఖాస్తు చేసుకున్న వెంటనే అధికారులు కూడా ఆమెకు ఇల్లు మంజూరైందని చెప్పడంతో ఆ ఆశ మరింత బలపడింది. “ఇప్పటికైనా మనకు సొంత ఇల్లు వస్తుంది” అనే నమ్మకంతో అప్పులు చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించింది. చెమటోడ్చి, అప్పుల బరువుతో కష్టపడి చివరకు ఇంటిని పూర్తిచేసుకుంది. అయితే అసలు పరీక్ష అక్కడినుంచే మొదలైంది. నిర్మాణం పూర్తయ్యాక బిల్లు కోసం ఆమె అధికారుల చుట్టూ తిరుగుతుంటే, రోజులు గడిచినా సమాధానం రాలేదు. ఎవరు ఏం చెప్పాలో తెలియని పరిస్థితి? ఒకరు ఒకలా, ఇంకొకరు ఇంకొకలా చెప్పడంతో ఆమెకు అయోమయం మరింత పెరిగింది.

**మీకు ఈ పథకం వర్తించదు:**
చివరికి అధికారులు చెప్పిన మాట ఆమెను ఒక్కసారిగా కుదిపేసింది “మీకు ఈ పథకం వర్తించదు? మీరు ముందే ఇందిరమ్మ ఇల్లు పొందారు.”ఆమెకు అది జీవితంలో వినని మాట. తాను ఎప్పుడూ అలాంటి లబ్ధి పొందలేదని ఎంత చెప్పినా, అధికారుల నిర్లక్ష్యానికి గోడలా తగిలింది. ఇదే అధికారుల దొల్లతనం ? దరఖాస్తు తీసుకునేటప్పుడు పరిశీలన చేయరు, పథకం మంజూరు చేస్తున్నప్పుడు ధృవీకరణ ఉండదు, కానీ చివరికి బాధితుడిని తప్పుపడతారు. ఈ అన్యాయం వెనుక ఉన్న అసలు కథ బయటపడినప్పుడు పరిస్థితి మరింత విషాదంగా మారింది. అదే గ్రామానికి చెందిన పమర్తి కళావతి అనే మహిళ, లక్ష్మీ తిరుపతమ్మ ఆధార్ కార్డు, రేషన్ కార్డు వివరాలను అక్రమంగా ఉపయోగించి, అప్పటి పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్‌తో కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి అప్పట్లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిని పొందింది. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా ఆ లబ్ధి ప్రభుత్వ రికార్డుల్లో లక్ష్మీ తిరుపతమ్మ పేరుతో నమోదు అయింది.

**అసలు లబ్ధి పొందిన వారు వేరే వారు:**
అసలు లబ్ధి పొందిన వారు వేరే వారు? కానీ బాధ మాత్రం నిజమైన అర్హురాలికి. ఇదే వ్యవస్థలో ఉన్న లోపం. ఒకరి తప్పు, ఇంకొకరి నిర్లక్ష్యం కలిస్తే నష్టపోయేది చివరికి పేద మనిషే. ఈ విషయం తెలుసుకున్న లక్ష్మీ తిరుపతమ్మ తన భర్తతో కలిసి ఉన్నతాధికారులను ఆశ్రయించింది. జిల్లా కలెక్టర్ వరకు వెళ్లి తన వేదన వివరించినా, ఫైళ్లలో తిరిగే ఆ ఫిర్యాదు నేలమీదకు రావడానికి మాత్రం ఆలస్యం అవుతోంది.

**చివరకు న్యాయం కోసం:**
చివరకు న్యాయం కోసం ఆమె చింతకాని పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 26న ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. పోలీసులు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ? దరఖాస్తు దశలోనే సరిచూడాల్సిన వివరాలు అధికారులు పట్టించుకోలేదు. ఒకరి ఆధార్, రేషన్ కార్డు వివరాలు మరొకరి పేరుతో ఎలా అనుసంధానం అయ్యాయి? ఎవరూ గమనించలేదా? లేక గమనించినా కళ్లుమూసుకున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం లక్ష్యాలు మంచివే అయినా, అమలు చేసే అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ఆ లక్ష్యాలు నేలకూలుతున్నాయి. ఒక పేద మహిళ తన కష్టంతో కట్టుకున్న ఇంటికి కూడా లబ్ధి రాకపోవడం, మరోవైపు నకిలీ పత్రాలతో లబ్ధి పొందిన వారు సుఖంగా ఉండడం ? ఇది వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేస్తోంది.

**ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకోవాలి:**
ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ ఘటనను గంభీరంగా తీసుకుని, నకిలీ పత్రాలు సృష్టించి లబ్ధి పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే



విధుల్లో నిర్లక్ష్యం చూపిన అధికారులపై కూడా విచారణ జరిపి బాధ్యుల్ని శిక్షించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా, లక్ష్మీ తిరుపతమ్మలాంటి నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలి. లక్ష్మీ తిరుపతమ్మ కథ ఒక వ్యక్తి బాధ మాత్రమే కాదు? సంక్షేమ పథకాల అమలులో ఉన్న లోపాలకు ప్రతిబింబం. ఈ ఘటనకు న్యాయం జరిగితేనే, పేదల నమ్మకం ప్రభుత్వంపై నిలుస్తుంది. లేదంటే “పథకాలు ఉన్నాయ్? కానీ మనకోసం కావు” అనే భావన మరింత బలపడుతుంది.

**చింతకాని సబ్-ఇన్‌స్పెక్టర్ వివరణ:**
బాధితురాలు పామర్తి లక్ష్మీ తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చింతకాని సబ్-ఇన్‌స్పెక్టర్ వీరేందర్ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో అదే గ్రామానికి చెందిన పామర్తి కళావతి, అప్పటి పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ కలిసి బాధితురాలి ఆధార్, రేషన్ కార్డు వివరాలను అక్రమంగా ఉపయోగించి నకిలీ పత్రాలు సృష్టించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి పొందినట్లు గుర్తించినట్లు చెప్పారు. ఈ మేరకు సంబంధిత నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు సబ్-ఇన్‌స్పెక్టర్ వీరేందర్ జనం సాక్షి కి తెలిపారు.





## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లేకుండా సత్వర పరిష్కారం చేయాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు ఆదేశం

**భువనగిరి, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన మొత్తం 57 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కార



చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు 39, జిల్లా పంచాయతీ శాఖకు 5, చేనేత మరియు జౌళి శాఖకు 4, మున్సిపాలిటీకి 2, శిశు సంక్షేమ శాఖకు 2, జిల్లా వ్యవసాయ

మిగతా 11లో

## ప్రజాక్షేత్రంలోనే సమస్యల పరిష్కారానికి శ్రీకారం : ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, ఏప్రిల్ 27( జనంసాక్షి):**
ప్రజాక్షేత్రంలోని సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని దానిలో అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. సోమవారం చంద్రుగొండ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ తొంబై తొమ్మిది రోజుల ప్రణాళికలో భాగంగా అధికారులను వారి వారి శాఖలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రధానంగా వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ధాన్యం కొనుగోలు పౌరసరఫరాల పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖలలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలి అన్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి



లేకుండా ప్రత్యమ్మ ఏర్పాటు చేయాలని నిరంతరం తాగునీరు అందేలా చూడాలని ఎమ్మెల్యే గారి ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ తహసీల్దార్ జగదీష్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీరేది బీ ఆర్ ఎస్ పార్టీతోనే

## పిడిగం నాగయ్య ముదిరాజ్



**తిరుమలగిరి (సాగర్)ఏప్రిల్ 27 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీర్చేది కేవలం బి ఆర్ ఎస్ పార్టీ మాత్రమేనని ,అది కూడా బీ ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపకుడు తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ తోనే సాధ్యమవుతుందని, బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ అన్నాడు . సోమవారం మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవం నిలబడాలన్నా ,తెలంగాణ ప్రజలు సుఖపడాలన్నా ,తెలంగాణ బాపు కెసిఆర్ నాయకత్వం తప్ప , ఏ రాజకీయ పార్టీ, ఏ ఇతర నాయకుల వల్ల జరగదని , తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రజల అవసరాలు తీర్చడం కోసం ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ,అటువంటి బిఆర్ఎస్ పార్టీకి అందరూ మద్దతు తెలిపి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపురం సర్పంచ్ రావులపాటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, పార్టీ సీనియర్ నాయకుడు నాగేండ్ల వెంకటరెడ్డి , నాయకులు శాగం కోటిరెడ్డి ,నర్సింగ్ వెంకటేశం, వీరబోయిన మల్లికార్జున్, పురుషోత్తం ,అంగోతు పకీర, ఆవుల రామలింగయ్య ,అనుముల జీవన్, వల్లపు ఎల్లయ్య, పాతనబోయిన వనమాలు, చెన్నబోయిన లక్ష్మయ్య ,కొచ్చెర్ల కోటి ,నారాయణరెడ్డి ,రాజు ,చంద్రయ్య , రతన్ , జటావత్ శ్రీను , మల్లయ్య , నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# జనాభా గణన 2027పై అవగాహన కార్యక్రమం

## అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

**జనం సాక్షి /ఆలేరు ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాకలెక్టర్ జిల్లా సెన్సెస్ ఆఫీసర్ గారి ఆదేశాల మేరకు ఆలేరు పురపాలక సంఘం పరిధిలో జనాభా గణన?2027కు సంబంధించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన)పై ప్రత్యేక అధికారి దూడల వెంకటేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్లకు స్వీయ గణన విధానం, దాని ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ గారు మాట్లాడుతూ జనాభా గణనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు. కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి స్వీయ గణన విధానం ద్వారా సమగ్రమైన సమాచారం సేకరణ సులభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మోటకొండూరు పట్టణ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సర్పంచ్‌కు సిపిఎం నేతల వినతి - అండర్ డ్రైనేజీ, ఆటో పార్కింగ్‌పై డిమాండ్



మోటకొండూరు, ఏప్రిల్ 27(జనంసాక్షి): మోటకొండూరు పట్టణ కేంద్రంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.పట్టణంలోని అన్ని వార్డులలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని, కొన్ని వార్డులకే పరిమితం చేయకుండా పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని కోరారు.బస్టాండు సెంటర్లో ప్యాసింజర్ ఆటోల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించాలని, ప్రస్తుతం నీడ లేక డ్రైవర్లు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.బస్టాండులో అసంపూర్తిగా ఉన్న బాత్రూమ్‌లకు వసతులు కల్పించాలని, స్మశాన వాటికను సుందరీకరించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద నెలలో నాలుగు సార్లు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. చెరువు కట్టపై ఉన్న బతుకమ్మ ఘాట్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వద్దేబోయిన మహేందర్ మాట్లాడుతూ.. 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వీధుల్లో తాము పర్యటించామని, బాబా చికెన్ సెంటర్ పక్కన ధ్వంసమైన డ్రైనేజీ మూతను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. సర్పంచ్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బందెల పోచయ్య, వంగపల్లి బాబు, ఎస్కే అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

## గ్రామ గ్రామాన రెపరెపరాడిన గులాబీ జెండా



**నూతనకల్ ఏప్రిల్ 27(జనంసాక్షి)** భారత రాష్ట్ర సమితి 26వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నూతనకల్ మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సోమవారం పలు గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఉద్యమ పార్టీ ప్రస్తావన నుండి నేటి వరకు చేసిన సేవలు గురించి నాయకులు వివరించారు మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిపారు ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మళ్లీ మా అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ ప్రచార కార్యదర్శి రేసు వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమల్ రావు ఆయా గ్రామాల సర్పంచ్ లు మహేశ్వరం మల్లికార్జున్, గాడుదుల లింగరాజు యాదవ్ గుగులోతు కోటేష్ నాయక్ కాసా నరేందర్ యాదవ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ లావణ్య మధుసూదన్ రెడ్డి మొగుళ్ళ వెంకన్న విద్య సాగర్ మధు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మధ్యవర్తులు లేకుండా ధాన్యం విక్రయించాలి





**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** మండలంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మెహర్ నగర్, హైదర్‌పూర్, జిబ్లాక్‌పల్లి, వంకమామిడి, సల్లోనిగూడెం, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధర్మారెడ్డిపల్లి, భీమనపల్లి, కనుముక్కల, జిబ్లాక్‌పల్లి గ్రామాల్లో ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని మధ్యవర్తుల ఇబ్బందులు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురివి వెంకటేష్ గౌడ్, మర్రి రాజిరెడ్డి, సర్పంచులు సామ రవీందర్ రెడ్డి, సిలువేరు లక్ష్మయ్య, కర్నాటి వరలక్ష్మి పాండు, ఆర్ల కావ్య వెంకటేష్, చుక్క శోభా శంకర్, గోరుగంటి సువర్ణ రవీందర్, మచ్చ శ్రీనివాస్, ఏపీఎం తవరియ నాయక్, సీసీలు వసంత, కొండమడుగు మల్లేష్, ఉప సర్పంచులు గురువయ్య, ఆర్ల లింగస్వామి, అవనిగంటి పరమేష్, కొమరి విజయ్, పడమటి మహిపాల్ రెడ్డి, నాయకులు ఆకుల వెంకటేష్, ఆకుల శ్రీలత, సుధాకర్, కంటి లింగస్వామి యాదవ్, బుడిగి మల్లయ్య, సురివి కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అడ్డగూడూర్/ఏప్రిల్ 27(జనం సాక్షి)**

అడ్డగూడూర్ మండల కేంద్రములో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జెండా ఎగురవేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సమైక్యాంధ్ర నాయకులతో ఏకదాటిగా 14 సంవత్సరాలు కొట్లాడి ఢిల్లీ పీఠాన్ని కదలించి పోరాడిన చరిత్ర కలిగిన పార్టీ బిఆర్ఎస్ పార్టీదని అది కెసిఆర్ గారి నాయకత్వం లోనే సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులుగౌడ్,మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,దాసరి బాలరాజు,బండి యాదగిరి పయ్యావుల మత్స్యగిరి,గుగ్గిళ్ళ భరత్,బాలెంల బాబురావు,తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ,మండల ఫ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సందర్బంగా నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు. ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్, 3 వ వార్డ్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి,సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు,కౌన్సిలర్లు, సర్పంచ్లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

### నాంపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**నాంపల్లి, ఏప్రిల్,27(జనంసాక్షి)**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాంపల్లి గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ఎజెండాలుగా బీఆర్ఎస్ పార్టీ దేశానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సుంకిశాల మాజీ సర్పంచ్ రాములు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, ముఖ్య కార్యకర్తలు కామిశెట్టి పాండు, గౌరు కిరణ్, గంజి సంజీవ, కస్తూరి రాము, గండూరి నరేందర్ పాల్గొన్నారు.

### సాయిగూడెంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనం సాక్షి /ఆలేరు ప్రతినిధి**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం సాయిగూడెం గ్రామంలో సోమవారం గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ స్థాపన లక్ష్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం పట్ల బిఆర్ఎస్ కట్టుబాటును నేతలు వివరించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాల్ రాజు, ఊదరి రాములు, బండి శీను, పుట్ట పవన్, కొండ చంద్రారెడ్డి, ఇంజరాజు, ముద్దేపాక నరసయ్య, ముద్దేపాక లక్ష్మయ్య, సంగీ స్వామి, చింతకాయల రవి, ముత్యం రామచందర్, అల్వాల బాలకృష్ణ, ఆలేటి శ్రీకాంత్, బోగారం మురళి, అల్వాల చంటి, ఆలేటి కర్ణాకర్, కట్టెగొమ్మల సిద్ధారెడ్డి, బీజని సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## నిరంతరం ప్రజాసేవ, కార్యకర్తలకు అండగా

### స్వంత గ్రామం నల్లబండగూడెంలో ఘనంగా పుట్టినరోజు వేడుక

**కోదాడ,( జనంసాక్షి):**
బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదిన వేడుకలు, ఆయన సొంత గ్రామం నల్లబండ గూడెం నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటే శ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు, వికలాంగులకు, నూతన వస్త్రాలు అంద జేశారు. అనంతరం కవిత రెడ్డి మాట్లాడుతూ రామచంద్ర రావు నిరంతరం ప్రజ లకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా ఆదుకునే గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తిని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలు స్వగ్రామంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షుడుగాదరి పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ అలసకాని శరవేశ్వరరావు భవాని రాష్ట్ర సీనియర్ నాయకులను నూనె సులోచన బొల్లి శెట్టి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా గులాబీ జెండా

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (జనంసాక్షి):**



మండల పరిధిలోని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకుని 26వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన గులాబీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎగురవేసిన గులాబీ జెండా నేడు తెలంగాణ ప్రగతి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అసాధ్యమని భావించిన సమయంలో దానిని సుసాధ్యం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసి సాధించిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సీత వెంకటేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాలనరసింహ, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్ బాత్క లింగస్వామి, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, గునిగంటి మల్లేష్, సీత శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం వేడుకలు..!

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 27(జనంసాక్షి)**
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం వేడుకల సందర్భంగా పి.ఏ.పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్ బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసిత్వాన్ని కాపాడడానికి బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, బీఆర్ఎస్ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి సాధ్యమైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పేర్ల రవి, గణపురం శంకర్,గొర్ల వెంకటయ్య,వార్డు సభ్యులు నారాయణదాసు వెంకన్న,పేర్ల నాగేంద్రబాబు, గణపురం జనార్ధన్,పిల్లి కృష్ణయ్య, పేర్ల ప్రవీణ్, గణపురం అజయ్,చిలుముల అనిల్,చిట్టిమల్ల శేఖర్,కూరాకుల అశోక్,మణి,రాము,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.






## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**మునుగోడు ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఉద్యమ పార్టీగా ప్రారంభమైన బిఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. రైతు సంక్షేమం,పేదల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. పార్టీ స్థాపక నాయకత్వం చూపిన మార్గంలో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మారగోని అంజయ్య , పొలగొని సైదులు,నన్నూరి భూపతి రెడ్డి, యడవెల్లి సురేష్, ఐతగోని విజయ్,కమ్మంపాటి శంకర్,సింగం సైదులు, బండారు శ్రీనివాస్,సురిగి రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరా పై రవాణాచార్జీలు ఉత్పత్తిదారులే భరించాలి..ముక్కా రామ్మూర్తి

**జనంసాక్షి మిర్యాలగూడ :**
ఎరువుల సరఫరా పై రవాణాచార్జీలను ఉత్పత్తిదారులే భరించాలని వారే డీలర్స్ పాయింట్ కి చేర్చాలని ఫర్టిలైజర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ముక్కా రామ్మూర్తి అన్నారు. సోమవారం నాడు తెలంగాణ ఫర్టిలైజర్స్ మరియు సీడ్స్ అసోసియేషన్ పిలుపుమేరకు మిర్యాలగూడలో ఎరువుల దుకాణాలు బందు చేసి నిరసన తెలపడం జరిగింది. అనంతరం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఋషేంద్రమణి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణాచార్జీలను ఉత్పత్తి దారులే భరించాలని అనవసరమైనటువంటి సరుకులను ఎరువులకు అంటకట్ట వద్దని 15- 20 సంవత్సరాల నుండి కొనసాగుతున్న డీలర్స్ మార్జిన్ పెంచాలని కోరారు. ఇప్పటికే హమాలి చార్జీలు లారీ కిరాయిలు పెరిగి డీలర్ల పరిస్థితి దిగజారిపోయిందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోవడంతో ఈరోజు షాపులు బంద్ చేసి నిరసన తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఅసోషియేషన్ పట్టణ అధ్యక్షులు జవహర్ బాబు, ఉపాధ్యక్షులు నామిరెడ్డి అశోక్ రెడ్డి, గంగవరపు హరిబాబు, ఏచూరి శ్రీనివాస్, అలంపల్లి సంతోష్,జయి ని, అఖిల్ సోము, బ్రహ్మానందం, మోహన్ రావులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్దిదారుల ముఖాల్లో చిరునవ్వులు

**చండూరు, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కళ్యాణలక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలు లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తున్నాయి. ఈ పథకాలకు సంబంధించి మంజూరైన చెక్కులను సోమవారం చండూరు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తూ, ప్రభుత్వం ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ,మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ఆర్.ఐలు,ప్రసన్న,మురళీకృష్ణ. అంతేకాకుండా, కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. లబ్ధిదారులు తమకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.



# తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాల మధ్య మిర్యాల శ్రీనివాస్ నేతకి ఘన సన్మానం

## ఉద్యమ సేవలకు గుర్తింపుగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం



**భువనగిరి, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు మిర్యాల శ్రీనివాస్ నేతకు ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అబోతుల కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ నేతృత్వంలో శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మిర్యాల శ్రీనివాస్ నేత మాట్లాడుతూ, 2001 ఏప్రిల్ 27న కొద్దిమంది కార్యకర్తలతో ప్రారంభమైన టీఆర్ఎస్ పార్టీ నేడు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుందని అన్నారు. తాను శ్రీ లక్ష్మీనరసింహ స్వామి డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న రోజుల్లో అధ్యాపకుల ప్రేరణతో తెలంగాణ ఉద్యమం వైపు అడుగులు వేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వమే మార్గమని విశ్వసించి పార్టీతో అనుబంధం ఏర్పరుచుకున్నానని గుర్తు చేశారు. విద్యార్థి దశలో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని తెలంగాణ ఉద్యమంలో వందలాది పోరాటాలకు నాయకత్వం వహించిన సందర్భాలను ఆయన స్మరించుకున్నారు.
విద్యార్థి లోకాన్ని తెలంగాణ ఉద్యమం వైపు నడిపించడంలో తాను భాగస్వామ్యుడి నయ్యానని తెలిపారు. పార్టీలో వివిధ హోదాల్లో సేవలందించే అవకాశం లభించిందని, ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల అధ్యక్షుడు, డివిజన్ విద్యార్థి అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా టీఆర్ఎస్వీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి, టీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తదితర బాధ్యతలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 26 సంవత్సరాల పార్టీ ప్రయాణంలో తనకు లభించిన ఈ సన్మానం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మిర్యాల శ్రీనివాస్ నేత భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ చీమల రాజు, చెన్న మహేష్, గుజ్జ పవన్, రాళ్లబండి వెంకటాచారి, నితీష్, వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

## తహసిల్దార్ ఎన్. కరుణశ్రీ

**మే 11 నుంచి ఇండ్ల గణన.. సమాచారం అత్యంత గోప్యంగా ఉంచాలి**

**సిబ్బందికి తహసిల్దార్ ఆదేశం**

**గుర్రంపోడు: ఏప్రిల్ 27(జనంసాక్షి)**
జనగణన-2027 విధులను సిబ్బంది అందరూ అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, గడువులోగా పూర్తి చేయాలని గుర్రంపోడు తహసిల్దార్ ఎన్. కరుణశ్రీ ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జనగణన సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, జనగణన మొదటి దశలో భాగంగా మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఈ ప్రక్రియలో ప్రజల నుండి సేకరించిన వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా స్వీయ గణన చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా సిబ్బంది తమ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని, విధులకు వెళ్లేటప్పుడు వెంట ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిళ్లు తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు. అనంతరం హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సెస్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ డిజిటల్ కిట్లను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, ఎంపీఎస్ఓ సాలయ్య, మాస్టర్ ట్రైనర్లు మహమ్మద్ గౌస్ మొయినుద్దీన్, తోట సోమయ్య, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు,

# మండల వ్యాప్తంగా ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తుంగతుర్తి ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
తుంగతుర్తి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు, ఈ మేరకు పార్టీ జెండాను ఆవిష్కరించారు, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు గులాబీ జెండాను ఎగురవేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు, తుంగతుర్తి లో పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య గులాబీ జెండా ఎగురవేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అసాధ్యమని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సుసాధ్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీను, తునికి సాయిలు, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు కుంచాల శ్రీనివాసరెడ్డి, తప్పట్ల ఎల్లయ్య, చింతకుంట్ల మనోజ్, మేడుదుల రమేష్, మాతంగి వెంకటమ్మ కరుణాకర్, మల్యాల రాములు, గాజుల యాదగిరి, గుండ గాని దుర్గయ్య, కొండగడుపుల నాగయ్య, గొపగాని రమేష్, తడకమల్ల రవికుమార్, గొప్పగాని శ్రీను, రవి నాయక్, రచ్చ నవిన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాభా గణనలో తప్పులకు తావివ్వకూడదు

## తాసిల్దార్ సరోజ పావని

**మాడుగులపల్లి, ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జిఖఉూ) ఆవరణలో సోమవారం జనాభా లెక్కల సేకరణపై ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తాసిల్దార్ సరోజ పావని హాజరై, సిబ్బందికి కీలక సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతాయని, కాబట్టి ప్రతి ఎన్యూమరేటర్ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, ఎక్కడా చిన్న పొరపాట్లు కూడా జరగకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు అనంతరం మాస్టర్ ట్రైనర్లు మాట్లాడుతూ, ఈసారి జనాభా లెక్కల సేకరణలో సాంకేతికతను జోడించామని, మొబైల్ యాప్ ద్వారా వివరాలను ఎలా నమోదు చేయాలి, గృహాల జాబితాను ఎలా రూపొందించాలి అనే అంశాలపై ఎన్యూమరేటర్లకు ప్రాక్టికల్‌గా వివరించారు ప్రజల నుండి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు, గిరిధర్ శ్యామ్, ఏ ఎస్ ఓ దామోదర్న, ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు ఇతర ప్రభుత్వ సిబ్బంది జి పి ఓ లు శ్రీనివాసు, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో సదుపాయాలు కల్పించాలి : సర్పంచ్



**వలిగొండ, ఏప్రిల్ 27(జనంసాక్షి)**
మండలంలోని పులిగిల్ల గ్రామంలోని ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంబిబిఎస్ డాక్టర్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సోమవారం భువనగిరి జిల్లా కలెక్టర్ రేట్ ఏర్పాటు చేసిన గ్రీ వెన్స్ డే లో భాగంగా జిల్లా విద్యాధికారి డిఎంహెచ్వో కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ వేముల అనుష మల్లేష్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి రక్షకుడు బాపు కెసిఆర్

## ఏడో వార్డు కౌన్సిలర్ ఇన్చార్జి చిట్టిపోలు శ్రీనివాసులు



**హాలియా జనంసాక్షి** తెలంగాణ రక్షకుడు బాప్ కెసిఆర్ అని బి ఆర్ స్ సీనియర్ నాయకులు చిట్టిపోలు శ్రీను అన్నారు సోమవారం నాడు హాలియా సాగర్ రోడ్లో బి ఆర్ ఎస్ సి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన కేసీఆర్ బాపు అని అన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో. హాలియా మార్కెట్ మాజీ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి హాలియా పట్టణ అధ్యక్షుడు సతీష్ రెడ్డి. . దూరపల్లి వెంకటేశ్వర్లు ఎనర్సిరెడ్డి. కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి



తుంగతుర్తి ఏప్రిల్ 27 ( జనంసాక్షి)
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది మృతురాలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన. చింతకుంట్ల పున్నమ్మ (43) తన ఇంట్లో మోటర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది మృతురాలికి భర్త ఇద్దరు కుమార్తెలు కలరు



# అనేక కుట్రలను ఛేదించి తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌దే

## మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి రావు

**గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ**

**గుర్రంపోడు, ఏప్రిల్ 27, (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ, అనేక కుట్రలను ఛేదించి, ప్రజలందరినీ ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని కొనియాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. భవిష్యత్తులో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండల ప్రజలకు మరియు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రామగిరి చంద్రశేఖర రావు, మాజీ ఎంపీపీ సామల బోజ్జయ్య, సర్పంచ్ సల్వాది నగేష్, కామల్ల రాములు, షేక్ సిరాజు, మాజీ సర్పంచ్ బచ్చనబోయిన శ్రీను, గుర్రంపోడు మండల శాఖ అధ్యక్షుడు పోలేపల్లి యాదయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, చింతరెడ్డి రవీందర్ రెడ్డి,బొమ్ము ఆంజనేయులు, కుందారపు యాదగిరి, జెల్లా లింగయ్య, భూపతి రాజు, దోటి శ్రీను, దోటి శంకర్, ముడుసు గిరి, పెరిక గిరి, మారపాక నగేష్, ఉద్యమకారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,

# అన్నదాతల పొట్ట కొడుతున్న కొనుగోలు దందా

## తూకంలో దోపిడీ అధికారుల తీరుపై మండిపడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 27( జనంసాక్షి):** ప్రభుత్వ నిబంధనలు గాలికి ఎగిరాయి అధికారుల పర్యవేక్షణ అటకెక్కింది వెరసి మాడుగులపల్లి కొనుగోలు కేంద్రం అక్రమాలకు అడ్డాగా మారింది వేములపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కేంద్రంలో రైతుల శ్రమను దోచుకుంటున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ నాయకులు సోమవారం సందర్శించారు అక్కడ జరుగుతున్న తూకంలో తేడాలను గమనించిన నాయకులు, స్వయంగా కాంటా వేస్తున్న గన్నీ బస్తాను తూకం వేయగా 42.150 కిలోలు తూగింది అంటే ప్రతి బస్తాకు దాదాపు 2 కిలోల పైగా అదనంగా తూకం వేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు దీనిపై అక్కడి సిబ్బందిని ప్రశ్నిస్తే నోరు మెదపకపోవడం, బాధ్యులు తప్పించుకు తిరగడం చూస్తుంటే ఈ అక్రమాల వెనుక ఎవరి హస్తం ఉందో అర్థమవుతోంది అధికారుల బాధ్యతారాహిత్యం



విడ్డూరంగా అధికారుల సమాధానం రైతుల పక్షాన నిలవాల్సిన అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు ఈ దోపిడీపై సివిల్ సప్లై అధికారులను నిలదీస్తే, మాకు సంబంధం లేదు అంటూ చేతులు ఎత్తేయడం విస్మయానికి గురిచేస్తోంది అటు తహసీల్దార్‌కు ఫోన్ ద్వారా సమాచారం బి ఆర్ ఎస్ నాయకులు ఇవ్వగా ,నా దృష్టికి రాలేదు ఇంకోసారి అలా జరగకుండా చూసుకుంటా అని సమాధానం ఇవ్వడం జరిగింది అధికారుల పరోక్ష సహకారాన్ని సూచిస్తోందని



విమర్శలు వస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలట్ల బాబయ్య, మోషన్ అలీ, రాములు గౌడ్, నరేందర్ రెడ్డి, కొండల్, కాసిం, గంగాధర్, కృష్ణయ్య, రాబట్టు శ్రీను, వెంకట్ రెడ్డి, బెల్లి శ్రీను, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం పేరుతో జరుగుతున్న ఈ దోపిడీపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెట్టు

**బీబీనగర్ (జనం సాక్షి):** మండలంలోని గూడూరు, మాదారం, గుర్రాల దండి, చిన్న రావులపల్లి, గొల్లగూడెం,, ముగ్ధంపల్లి, కొండమడుగు, రాయ రావుపేట, జియా పల్లి తదితర గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా మద్దతు ధరను కల్పించే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా కాంట వేసిన ధాన్యం నిల్వ ఉండకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కేంద్రాలలో రైతులకు మంచినీటి వసతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, సర్పంచులు బొర్ర రమేష్, మందడి వెంకట్ రెడ్డి, కడెం పాండు, బానోత్ గోపీనాయక్, నరేష్ గౌడ్, బింగి అలివేలు మంగ శ్రీనివాస్, మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కనగల్లు, ఏప్రిల్ 27 (జనంసాక్షి)** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మడల కమిటీ ఆధ్వర్యంలో కనగల్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షులు ఆయు త గోని యాదయ్య గౌడ్ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో మాజీ సీఎం తెలంగాణ రాష్ట్ర సాధనఉద్యమ రథసారధి కేసీఆర్ నాయకత్వంలో దశల వారి ఉద్యమాలు నిర్వహించి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పది సంవత్సరాలు అన్ని రంగాలలో రాష్ట్రాన్ని దేశంలో నే ప్రథమ స్థానంలో ఉంచిన పరిపాలన అధ్యక్షుడు కేసీఆర్ అని అన్నారు. నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీ ఈస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, మాజీ సర్పంచ్ పగిళ్ల యాదయ్య, బండమీది రాము, ఎడవల్లి సొసైటీ మాజీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ పాలకూరి సైదులు ఎర్ర మాద వెంకటరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి ఎడవల్లి సొసైటీ మాజీ చైర్మన్ లు ఎర్రబెల్లి నర్సిరెడ్డి దో టిశ్రీనివాస్, నాయకులు బోయపల్లి జానయ్య గౌడ్, సింగం మల్లేష్, మామిడాల శివకుమార్, కందుల ప్రవీణ్, జినుకుంట్ల నరసింహ, నల్లబోతు యాదగిరి, నగేష్, చనగోని నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మలగూడెం ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

**రామన్నపేట, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** మండలంలోని తుమ్మలగూడెం ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు పోసిన 74 ధాన్యం కుప్పలను పరిశీలన చేసి అనంతరం మాట్లాడుతూ గ్రామంలో రైతులు పోసిన ధాన్యం రాసులకు కాంటా పెట్టకపోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. మార్కెట్ ప్రారంభించి రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు నిర్వాహకులను కేటాయించలేదని అన్నారు. వెంటనే కొనుగోలును ప్రారంభించాలని లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నేబోయిన విజయభాస్కర్, మండల కమిటి సభ్యులు మీర్ ఖాజా అలీ, శాఖ కార్యదర్శి గన్నేబోయిన శ్రీనివాస్, నాయకులు రాదారపు మల్లేష్, బోనగిరి శ్రీనివాస్, అశోక్, సుర సత్తయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



**బీబీనగర్ (జనంసాక్షి):** దేశంలో దైవంగా భావించే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ కోరారు. గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ సోమవారం బీబీనగర్ తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డికి గో సంరక్షకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గోవుకు ప్రత్యేక స్థానం ఉందని, గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం ద్వారా దేశవ్యాప్తంగా గోవు సంరక్షణకు మరింత ప్రాధాన్యం కలుగుతుందని అన్నారు. తమ వినతి పత్రాన్ని దేశ ప్రధాని, రాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్ గారికి పంపించాలని తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో అంశల అరవింద్ కుమార్, ఇంజమూరి ప్రభాకర్, సామ మల్లారెడ్డి, కారంగుల రాకేష్, ఇప్ప గణేష్, బండ శంకర్, కూర రాజేష్, నిఖిల్ శ్రీనివాస్, ఇంద్రియాల్ సాయి కృష్ణ, దొడ్డి కిషోర్ కుమార్, పోచంపల్లి గోపాల్, బడుగు బాబు రావు, గొల్లి రాజు, ఒంగోలు శంకర్ పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నిర్వాసితులు, రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలి

## భువనగిరి మండల సమస్యలపై సీపీఎం ధర్నా తహశీల్దార్‌కు వినతిపత్రం

**భువనగిరి, ఏప్రిల్ 27 (జనంసాక్షి)** బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితులకు, రైల్వే రెండో లైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మంజూరు చేయాలని కోరారు. సోమవారం భువనగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ, బస్వాపురం ప్రాజెక్టులో భూములు, ఇళ్లు కోల్పోయిన బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నడికుడి నుంచి బీబీనగర్ వరకు రైల్వే రెండో లైన్ పనుల్లో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. గత నాలుగైదేళ్లుగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వృత్తిదారులు కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు కీలకమైన బస్వాపురం ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, కేవలం రూ.500 కోట్లు కేటాయిస్తే లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. మండలంలోని గ్రామాల మధ్య నిలిచిపోయిన లింక్ రోడ్లను పూర్తి చేయాలని, నాగిరెడ్డిపల్లి సమీప హైవేపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ప్రాజెక్టు కాలువలపై రైతుల రాకపోకలకు బ్రిడ్జిలు నిర్మించాలని సూచించారు. గ్రామాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని, భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలు, సాగు భూములుగా పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి, వీధిలైట్లు, సీసీ రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, మోట ఎల్లయ్య, కొండపురం యాదగిరి, సురుపంగ ప్రకాష్, బోడు ఆంజనేయులు తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# గోమాత గౌరవం - రక్షణ, సంరక్షణ కై పిలుపు



**టేకులపల్లి, ఏప్రిల్ 27(జనంసాక్షి):** గోమాత ప్రాముఖ్యతను వివరిస్తూ, అంతరిస్తున్న గోవుల రక్షణ,సంరక్షణకై రాజ్యాంగ బద్దంమైన చట్టాలు తీసుకురావాలని విన్నవిస్తూ స్థానిక తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రథమ పౌరులు గవర్నర్ కి, దేశ ప్రధాన మంత్రికి, దేశ ప్రథమ పౌరులు రాష్ట్రపతి గారికి అభ్యర్థన అందేలా చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు బోడ పుణ్యా నాయక్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో రక్షణకు సంబంధించిన ప్రధాన అభ్యర్థన 1.ఆవు జాతి మాత, జాతీయ దేవత, జాతీయ ఆరాధన, జాతీయ వారసత్యం లేదా జాతీయ ఫౌండేషన్ అనే గౌరవనీయ హోదాను ఇవ్వాలి- గో మాత/ఆవును గౌరవించాలి).2. గోసేవ కోసం చట్టం చేయాలి- భారత దేశం అంతటా గోసేవ సమానంగా జరిగేలా,3. ?భారత దేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలి- గో మాత ఆవును రక్షించబడేలా, దేశ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని తహసీల్దార్లకు ఏకకాలంలో వినతులు అందజేయడం జరిగిందని, దేశ చరిత్రలో ఈరోజు ఒక ప్రత్యేక మైన రోజని ..గో రక్షణకై ఒక ఉద్యమం మొదలైందని అన్నారు.ఈ కార్యక్రమం లో బొడ్డుపల్లి బ్రహ్మాచారి, సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, నెల్లూరి సత్యం, బానోత్ గంగా, సబిత గుగులోత్ నాగేందర్, బానోత్ శివ, సేవాలాల్ సేన రైతుసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ తదితరు లు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామన్నపేటలో**

రామన్నపేట మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకలు అనంతరం ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 27 ఏప్రిల్ 2001న టిఆర్ఎస్ ను స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య జిల్లా నాయకులు ఎస్ కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ నాయకులు నోముల యాదగిరి, దుండగుల సమ్మయ్య, నక్క నరేందర్, జాల అమరేందర్ రెడ్డి, జెట్టి శివప్రసాద్, నల్ల సైదులు, ఆవుల శ్రీధర్, చిప్పలపల్లి రవి, గాదె శంకర్, వర్కల రమేష్, ఎండి హరీఫ్, బైరు హరికృష్ణ, వర్కల మల్లేష్, ఎర్రబోయిన సత్తయ్య, గట్టు ముత్తయ్య, పోషబోయిన నాగరాజు, ఏసబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండలో**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల పార్టీ బిఆర్ఎస్ : సట్టు



**రాజాపేట, ఏప్రిల్ 27( జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ ప్రజల ప్రాంత సమస్యల కోసం పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల పార్టీగా నిలిచిపోయిందని మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో సంబరాలు రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ గొపగాని బాలమణి యాదగిరి గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకల్లఉపేందర్, కూతురు లింగం, జలసాధన సమితి మండల కన్వీనర్ , బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్,, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, మాజీ సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, బిల్లకుదురు రాజు, మంత్రాల సుమన్, పులి చంద్రమౌళి, పిన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డి, నాగపురి పుల్లయ్య, అంజయ్య, సిరిపంగ మహేష్, కర్రే కనకయ్య, అంకతి వెంకటేష్, ఎల్మ రాజు, దగ్గుల విష్ణు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం వదిలి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

### స్వాధీనం చేసుకున్న రెవెన్యూ శాఖ



**కల్లూరు ఏప్రియల్ 27(జనంసాక్షి)** కల్లూరుమండల పరిధి ముగ్గ వెంకటాపురం నుండి కుప్పెనకుంట్ల వెళ్లే రహదారి ప్రాంతంలో పంట పొలాల సమీపంలో రేషన్ బియ్యాన్ని వదిలి వెళ్లినట్టుగా సమాచారం అందటం తో తాహ సిల్దార్ కే బ్రహ్మేశ్వరరావు ఆదేశాలు మేరకు రెవిన్యూ సిబ్బంది సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ముగ్గ వెంకటాపురం గ్రామంలో మూడు రోజుల క్రితం రేషన్ బియ్యాన్ని ట్రాక్టర్లో అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న సమాచారం మేరకు రెవెన్యూ శాఖ అధికారులుపట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అదే తరహాలో కుప్పెనగుంట్ల టు ముగ్గ వెంకటాపురం వాగు దగ్గరలో పిడిఎఫ్ బియ్యం మూటలు గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళినట్టు జిపిఓ నాగరాజు విశ్వసనీయ సమాచారం మేరకు సీజ్ చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తో ఉన్నతాధికారుల సమక్షంలో సివిల్ సప్లై గోడం కు తరలించారు. ఈ మేరకు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యాన్ని కాటా వేయించి వేయించి సివిల్ సప్లై కీ అప్పగిస్తామని తెలిపారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..

### శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన..

**చింతపల్లి, ఏప్రిల్ 27(జనంసాక్షి)** మెరుగైన సాగు పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ... కార్యక్రమం లో డా. ఎన్. లింగయ్య, ప్రధాన శాస్త్రవేత్త హెడ్, వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపాసాగర్, ముఖ్య ఉద్దేశం మరియు అవగాహన అంశాల గురించి వివరించారు అదే విధంగా మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. డా. ఆర్.సుశీల , ప్రధాన శాస్త్రవేత్త, మొక్కజొన్న పరిశోధనా స్థానం, రాజేంద్ర నగర్, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవడం గురించి, నేలతల్లి ఆరోగ్యం కాపాడడం గురించి, అవసరం మేరకే రసాయనాలు వినియోగించడం పై మరియు పంట మార్పిడి పాటించి, సుస్థిర ఆదాయాన్ని పొందడం పై అవగాహన కల్పించారు. డా. బి.లక్ష్మి ప్రసన్న, శాస్త్రవేత్త, వరి పరిశోధనా విభాగం, రాజేంద్ర నగర్, మార్కెట్లో గిరాకీ ఉన్న రకాల వివరాలను తెలియచేయడంతో పాటు, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించడం పై మరియు సేంద్రీయ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్,దేవరకొండ ఏడిఏ శ్రీలక్ష్మి,మండల వ్యవసాయాధికారి శ్రావణ కుమారి, విస్తరణ అధికారులు మౌనిక, శ్రీలత, 140 మంది రైతులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మధుసూధన్ మరణం బాధాకరం

### - టీయుడబ్ల్యుజే (ఐజేయూ) కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు



**భద్రాచలం ఏప్రిల్ 27 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ...తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మారబోయిన మధు సూధన్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని భద్రాద్రికొత్తగూడెం జిల్లా టీయుడబ్ల్యుజే (ఐజేయూ) కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇమంది ఉదయ్ కుమార్, మొబగాపు ఆనంద్ కుమార్లు సోమవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరోగా పనిచేసిన ఆయన తోటి జర్నలిస్టుల మిత్రులతో చాలా కలివిడిగా ఉండే వారని గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో నిఖార్సైన పాత్రికేయుడిగా పేరు తెచ్చుకున్నారని, జర్నలిస్టు లోకం మంచి మిత్రుడిని కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి ఆత్మస్థైర్యం కల్పించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం తహసిల్దార్ శ్రీనివాస రెడ్డి



**పినపాక, ఏప్రిల్ 27(జనంసాక్షి):** ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రైతులు తాసిల్దార్ కు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గల సమస్యలను తెలియజేశారు. సానుకూలంగా రైతుల సమస్యలు విన్న తాసిల్దార్ రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతుల సమస్యపై ఉన్నతాధికారులకు నివేదించి సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు, ఈ బయ్యారం సర్పంచ్ వాగబోయిన చంద్రరావు, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, బండారు సాంబశివరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు





**పినపాక, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** పినపాక మండలం గొట్టెల్ల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వేగంగా వెళుతున్న లారీ ఒక ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కరకగూడెం కు చెందిన ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మరో ముగ్గురు వ్యక్తుల పరిస్థితి విషమంగా ఉండగా, మరో నలుగురు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు జానంపేట, భూపతిరావుపేట గ్రామాలకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి,మండల అభివృద్ధికి కృషి చేస్తాం



**గుండాల,ఏప్రిల్ 27(జనంసాక్షి);**
మండలంలో కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కె. ఖదీర్, జిల్లా ఉపాధ్యాక్షులు పొంబోయిన ముత్తయ్యలు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పదవులు పొందిన ఖదీర్, ముత్తయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, తుమ్మల నాగేశ్వరావులు తమపై నమ్మకంతో జిల్లా పదవులు ఇచ్చారని అన్నారు. మండలంలో ప్రధాన సమస్యలను మంత్రులు, అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నామన్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి నిధుల మంజూరికి ఉన్నతాధికారులకు అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వచ్చే నెలలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనువాస్, తుమ్మల నాగేశ్వరావులను తీసుకవస్తామని అన్నారు. రానున్న కాలంలో మండలాభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా మండలంలో కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు డిల్లి వసంతరావు, ఈసం సంజీవరావు, పార్టీ నాయకులు అజయ్, అబ్దుల్ను, ఖాసీం, రమేష్, చంద్రశేఖర్, చాట్ల పద్మ, సీపిఐ, బీఎసిపి, టీడీపీ నాయకులు రమేష్, రాంబాబు, సాంబయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మానాల నారాయణ మూర్తి, మానాల వెంకటేశ్వర్లు, మానాల ఉపెందర్, నాగరాజు, సత్యం, శ్రీశైలం, వీరన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాసారపు తిరుపతి, రాంబాబు, గ్రామస్తులు బత్తిని సాయన్న, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థల కోసం కార్మికుల హక్కులు పై దాడి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల లాభాల కోసం కార్మికుల హక్కులపై దాడి చేసి వారి హక్కులను కాలరాస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో మామిడి వెంకయ్య అధ్యక్షతన జరిగిన మేడే సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను అందరూ ఐక్యంగా ఖండించాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను మే డే స్ఫూర్తితో వ్యతిరేకించాలన్నారు. సిపిఐ పార్టీ కనీస వేతనం, నిర్ణీత పనిగంటలు, కార్మికుల ఉద్యోగ భద్రత అంశాలపై రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పబ్లిక్ సెక్టర్ ను కాపాడేందుకు సామాజిక న్యాయం కోసం కార్మిక ఉద్యమాలే మార్గమన్నారు. మే డే వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, చెన్నగాని సైదులు, జడ శ్రీనివాస్, సోమ గాని కృష్ణ, కందుల వెంకటేశ్వర్లు, ఇందిరాల వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, జడ వెంకన్న, మామిడి నరసయ్య, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బీబీనగర్ లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**బీబీనగర్ (జనం సాక్షి):**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండల వ్యాప్తంగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెడాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, గాదె కవిత నరేందర్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు రాచమల్లు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు మంచాల రవికుమార్, సోమారం శంకర్, గోపాల్, నాగరాజు, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణతో తాజ్‌పూర్‌లో ఉత్సాహం

## పార్టీ జెండా ఆవిష్కరణ టపాసులు, స్వీట్ల పంపిణీతో సంబరాలు



**భువనగిరి, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం మొత్తం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించిందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కు పట్టం కడతారని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మి బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కే హైమద్ తదితరులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# ఇండ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి

**బీబీనగర్ (జనంసాక్షి):**
బీబీనగర్ పట్టణ కేంద్రంలో గల రైల్వే లైన్ విస్తరణకు చేపట్టనున్న భూ సమికరణలో భాగంగా ఇండ్లు కోల్పోనున్న బాధిత కుటుంబాలను రైల్వే శాఖ ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగళి రెడ్డి కోరారు. బాధితులతో కలిసి ఆయన సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీబీనగర్ లోని రైల్వే డబ్లింగ్ విస్తరణ పనుల్లో భాగంగా గతంలో ట్రాక్ పక్కనే గల నివాస గృహాల ప్రదేశం నుంచి 12 మీటర్ల పరిధి మేర విస్తరించేందుకు రైల్వే అధికారులు మార్కింగ్ ఇవ్వడం ఇచ్చినట్లు తెలిపారు. . తిరిగి తాజాగా ప్రతిపాదనను మార్చుతూ 12 మీటర్లకు బదులుగా 30 మీటర్ల వరకు మార్కింగ్ ను ఇచ్చారని, దీంతో నష్టపోతున్న కుటుంబాల సంఖ్య పెరిగి 80 కుటుంబాలు ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులు అయ్యే అవకాశం ఉన్నందున ఆవేదన వ్యక్తం చేశారు ,రైల్వే అదికారులు గతంలో నిర్ణయించిన 12 మీటర్ల మార్కింగు లైన్ ను అధికారకంగా ప్రకటించాలని కొరారు ..అదే విధంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలకు మర్కెట్ విలువను ప్రామాణికంగా తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని ,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మాదిరిగా ఇండ్లుకొల్పోయిన వారికీ ,వెరే చోట నుతన గృహాలను రైల్వే డిపార్టుమెంటు నిర్మించి ఇచ్చేలా చూడాలని బాధితుల తరఫున కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ,మాజి ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి , ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి , నాయకులు రాగీర్ శ్యామ్, ,కట్ట ప్రభాకర్ , రొడ్డ శ్రీను, పింగల్ అన్న సేవాదళ్ అద్యక్షులు ఎండీ .మోయిన్, తుమ్మల నరసింహ రెడ్డి ,కాసుల అజయ్ కుమార్ ,నరసింహ, విశ్వం ,పొట్ట శరత్ ,నర సింహ,పొట్టనరేశ్,వోవలదాస్ సంతోశ్, కట్ట సంతోశ్,బాధితకుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పడమటిసోమారం లో వైద్య శిబిరం ఏర్పాటు



**బీబీనగర్ (జనం సాక్షి):**
మండల పరిధిలోని పడమటిసోమారనీ గ్రామంలో బీబీనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు బీపీ, షుగర్, ఎక్సరే తదితర పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య సమస్యలతో ఉన్నవారికి అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య , ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్ , పంచాయితీ కార్యదర్శి వేణు గౌడ్ , పాలకవర్గ సభ్యులు, నాగలక్ష్మి కృష్ణ , సదానందం , నూనె అమృత , ఎండీ ఉస్మాన్ రేష్మ , గ్రామ నాయకులు తల బోయిన గణేష్ యాదవ్, బొమ్మగాని బసవయ్య గౌడ్, కందాడి రవీందర్ రెడ్డి ,బద్దం బుక్షపతి , వంటల బిక్షపతి, ఆకుల బసవయ్య, బద్దం సురేష్,అరుణ్ గౌడ్, వేణు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో అంగన్వాడీ టీచర్లకు 4జీ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

### హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా జనంసాక్షి ఏప్రిల్ 27**
ఆ నుముల ప్రాజెక్టు, హాలియా: మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు 4జీ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. వైస్ చైర్మన్ రాజా రమేష్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ల సమక్షంలో చైర్మన్ చంద్రారెడ్డి గారు టీచర్లకు ఫోన్లు అందజేశారు. సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, "అంగన్వాడీ టీచర్లు ప్రతి బెనిఫిషియరీని ఫోన్ ద్వారా రిజిస్టర్ చేసి, 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల బరువులు, హాజరు, ఫేస్ క్యాప్చర్‌లు రికార్డ్ చేస్తూ ఫుడ్ పంపిణీ చేస్తున్నారు" అని తెలిపారు. చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్, కౌన్సిలర్లు అందరూ టీచర్లకు ఫోన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె. రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# బాలల సదన్ లో రక్షణ, భద్రత తో పాటు డ్రగ్స్ పై అవగాహన

**❑మీ విద్య మీ భవిష్యత్తుకు పునాది.. ❑ఆడపిల్లలు తెలియని వ్యక్తులకు దూరంగా ఉండాలి..**

**మణుగూరు, ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిడిపిఓ జయలక్ష్మి ఆధ్వర్యంలో బాలల సదనలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సోమవారం మణుగూరు మండలం శివలింగపురం బాలల సదనం లో పిల్లలకు రక్షణ, భద్రత తో పాటు , డ్రగ్స్ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనిన్ ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీధర్ పాల్గొని మాట్లాడారు... వేసవి సెలవులు వస్తే అమ్మమ్మ,నానమ్మ ఇంటికి వెళ్లి చక్కగా ఆడుకుంటారు. తల్లి లేక తండ్రి,తల్లి తండ్రి లేని పిల్లలు ఎంతోమంది ఉన్నారు. తల్లిదండ్రులు చేసిన చిన్న తప్పు వల్ల బాల్య జీవితం భారంగా మారుతోంది. అమ్మ నాన్నల ప్రేమకు దూరమైన పిల్లలకు బాలల సదనలో అన్ని రకాల సౌకర్యాలతో ప్రభుత్వం వసతి కల్పించి మంచి విద్య అందిస్తోంది.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**స్వర్ణలత లెనిన్ మాట్లాడుతూ...**
ఎవరైనా తెలియని వ్యక్తులు కూల్ డ్రింక్స్ చాక్లెట్స్ బిస్కెట్స్ ఏదైనా ఇస్తే వాటిని మీరు ముట్టకూడదు. మత్తు పదార్థాల కలిపి ఉంటాయి. తాగటం తినటం వల్ల తెలియకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడతాము. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని



ఒకసారి అలవాటు చేసుకుంటే మీ జీవితం అందకారం అవుతుందని అన్నారు.చిన్న పిల్లలు విద్యపై శ్రద్ధ పెట్టి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు. చెప్పుడు మాటలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.గుంట ముక్కల ఝాన్సీ 9 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఈ బాలల సదనలోనే ఉండి చదువుకుంది. ఇంటర్మీడియట్లో 917/1000 సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచి తన ఆత్మస్థైర్యాన్ని నిలబెట్టుకుంది. అయిషా నిశాంత్ కూడా ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కు సాధించి ఎంసెట్ కోచింగ్ తీసుకుంటుంది. ఇక్కడున్న పిల్లలందరూ మంచిగా చదివి మీ భవిష్యత్తుకు మీరే బంగారు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం ఉమెన్స్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రూప మాట్లాడుతూ.. ఎప్పుడైనా ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు 181, 100 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి మీకు జరగబోయే విపత్తు గురించి తెలియజేస్తే వెంటనే మీకు రక్షణ కల్పిస్తారని చెప్పారు. ఆడపిల్లలు ఒంటరిగా ఎక్కడికి వెళ్ళకూడదు తెలియని ప్రదేశాలలో అనుమతులు లేకుండా వెళ్తే ప్రమాదాల బారిన పడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ జయలక్ష్మి, డి సి పి ఓ హరి కుమారి సీఐ నాగబాబు, సూపరిండెంట్ శిరీష,డిస్ట్రిక్ట్ మెషిన్ కో ఆర్డినేటర్ రూప ,సూపర్వైజర్ పద్మ ,సుశీల్,కార్మిక శాఖ అధికారి రాజు,పి హెచ్ సి వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను సోమవారం మండల పరిధిలోని సారపాకలో పట్టణ కమిటీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారపాక ప్రధాన సెంటర్లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు కొనకంచి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి తెలంగాణ సాధించిన పార్టీగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. భారత దేశ రాజకీయాల్లో మార్పు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, బీఆర్ఎస్ వార్డుమెంబర్లు, యువజన, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, ఉద్యమనాయకులు తదితరులు పాల్గొన్నారు.



**టేకులపల్లి లో**
టేకులపల్లి మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వర ప్రసాద్ గౌడ్ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి అన్ని వర్గాలను ఏకం చేశారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్, జిల్లా నాయకులు భూక్య దళిసింగ్ నాయక్, ఉద్యమ నాయకులు తేజావత్ రవి, భూక్య లాలు నాయక్, కుమ్మరి కిరణ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు ఆమెడా రేణుక నాగభూషణం, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, సర్పంచులు గుగులోతు లక్ష్మానాయక్, బానోత్ రామా నాయక్, టేకులపల్లి ఉపసర్పంచ్ అనంతుల వసంత, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి మౌలానా, మాజీ ఎంపీటీసీలు జాలాది అప్పారావు, భూక్య బాలకృష్ణ, ధరావత్ బాలాజీ, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య,యువజన నాయకులు వంశీ నాయక్, మాలప్రోలు రవి, కొట్టే సురేష్,బల్లెం సురేష్ బొడ్డు రాము, కేలోత్ కుమార్, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**బూర్గంపహాడ్, ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ఉద్యమకారులు అధికారులకు గ్రీవెన్స్లో వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారులు ప్రత్యేక తెలంగాణ కోసం అహర్నిశలూ పోరాటం సాగించి ఎట్టకేలకు ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు తోడేటి సత్యనారాయణ, బాసిపోయిన మోహనరావు, కొక్కండ ప్రసాద్, పారుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**పినపాక, ఏప్రిల్ 27(జనంసాక్షి):**
పినపాక మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ కూలీలకు డీసీసీ ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు, కూలీలకు అందుతున్న సదుపాయాలపై ఆయన తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 23 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు. 72 సంవత్సరాల వయసులో మజ్జిగ క్యాన్ భుజంపై మూసుకొని వెళ్లి ఉపాధి హామీ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక సర్పంచ్ అరిగెల అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరుపతి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు స్వతంత్ర రెడ్డి, కొండేరు సంపత్, మార్తా మనోజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కార్మిక ఆగ్రహానికి ఐటీసీ గురికాక తప్పదు

**కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ హెచ్చరిక**

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 27 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యం చర్చలకు పిలవకపోతే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ.యాకూబ్ పాషా, బల్లెం నాగయ్యలు హెచ్చరించారు. సోమవారం 33వ రోజుకు రిలేనిరాహారదీక్షలు చేరుకోవడంతో దీక్షలకు బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకఆర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజశేఖర రెడ్డి, కొండారెడ్డిలతో పాటు ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మద్దతు పలికి కార్మికులకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలను దీక్షల రూపంలో యాజమాన్యానికి తెలియచేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కార్మికుల పోరాటాన్ని యాజమాన్యం పట్టించుకోవడంలేదని, ఇప్పటికే సమ్మెకు వెళ్లేందుకు కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా ఉన్నారని... రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం కానుందని హెచ్చరించారు. దీక్షలో సందిపాము బాబు, బోనం నాగిరెడ్డి, రేగుమూడి రాంబాబు, పొడుతూరి రాజు, దార్ల కవిత, కందాల వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, మేకల శేషమ్మ, కోడూరి శ్రీనివాసరావు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# సేవలో వాసవి క్లబ్ భద్రాచలం ముందంజ

**○ చారుగుళ్ల శ్రీనివాస్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సిఐ నాగరాజు..**

**భద్రాచలం ఏప్రిల్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో చారుగుళ్ల శ్రీనివాస్, వాణి సీతారత్నకుమారి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డిస్ట్రిక్ట్ వి?106ఏ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, వాణి సీతారత్నకుమారి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు 1000 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాబినెట్ ట్రెజరర్ ఉడతా నగేష్ కుమార్, భద్రాచల పట్టణ సి ఐ నాగరాజు, భద్రాచలం ఆర్టీవో వెంకట పుల్లయ్య హాజరై మాట్లాడుతూ చారుగుళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో జిల్లా పరిధిలోని వాసవి క్లబ్బులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాయని ఉన్నారు. గత ఐదేళ్లుగా శ్రీరామనవమి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భద్రాచలం డిపో ఇన్‌చార్జ్ విజయశ్రీ, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రటరీ పెనుగొండ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రేపాక సాయి అఖిల్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ సూచనల మేరకు కార్యక్రమాలు చేపట్టారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో గ్రామాల్లో తెలంగాణ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను కూడా ఎగురవేశారు. పార్టీ ఆవిర్భవించి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రామ, మండల, జిల్లా



స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమకారులను సత్కరించారు. అమరవీరులను స్మరించుకుంటూ జెండా పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# ఏటిడిఓపై చర్యలు తీసుకోవాలి

## పిడిఎస్యు డిమాండ్ - కలెక్టర్‌కు వినతి

**ఖమ్మం, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :**
గిరిజన సంక్షేమ శాఖలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏటిడిఓ సత్యవతి పై తక్షణ చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ కి వినతిపత్రం సమర్పించారు. గిరిజన హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. ఈ ఘటనలకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతులు లేకుండా నడుస్తున్నాయని, విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకుని గుర్తింపు రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలకు గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి. మస్తాన్, నాయకులు గాంధీ, శ్రీకాంత్, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**మధిర, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
మధిర మున్సిపాలిటీ పరిధిలోనిమడుపల్లి గ్రామం లోని రైతు వేదికలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీమతి కే నాగ స్వాతి మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి పంట మార్పిడి పద్ధతిని పాటించి అధిక ఆదాయాన్ని పొందాలి మార్కెట్లో గిరాకీ ఉన్న రకాల పండించాలని సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారం పొందాలని రైతులకు వివరించడం జరిగింది. అలానే వ్యవసాయ అధికారి కే. సాయి దీక్షిత్ మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేయండి ఎక్కువ దిగుబడులు అర్జించే విధంగా రైతులు వ్యవసాయం చేయాలి అని కోరారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి కౌన్సిలర్ లక్ష్మి తులసి గారు వ్యవసాయ విస్తరణ అధికారి అమృత మరియు మడుపల్లి రైతులు పాల్గొన్నారు.





# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**మధిర, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ 26వ పార్టీ వేడుకలు పార్టీ ఆఫీసులో మాజీ జడ్పీ చైర్మన్ , మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్ రాజు గారు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ కోసం ఒక్కడు బయలుదేరి తెలంగాణలోని సబ్బండ వర్గాలను కలుపుకొని తెలంగాణను తీసుకువచ్చి రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు అభివృద్ధి పదంలో నడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లపోతు వెంకటేశ్వరరావు అరిగె శ్రీనివాసరావు మధిర మున్సిపాలిటీ 19 వ వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు మధిర మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు చిత్తారు నాగేశ్వరావు, మధిర పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ ధీరావత్ మాధవి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ కురేషి వేల్పుల శివ, చారు గుండ్ల వెంకట లక్ష్మి నరసింహా రావు, మార్త అప్పారావు, సూర్యదేవర శ్రీనివాసరావు, పెదపూడి సుధాకర్ (చంటి), ఏరువ నాగరాజు, షేక్ జాన్ సైదా, కోట కోటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, ఆరుద్ర కొండలరావు, వీరంశెట్టి సీతారామయ్య, ఆవుల నాగేశ్వరావు రంజిత్ కుమార్ మల్లెల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మధిర, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
మధిర మండలం వంగవీటి గ్రామంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో మంజూరు



అయిన సిసి రోడ్డుకు మధిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులన్నీ సీసీ రోడ్లుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు ఎంపీ లాడ్స్ ద్వారా సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ సిద్దిపోగు ప్రసాద్, సర్పంచ్ పలగాని రాణి మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మర్లపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు కటికల సీతారామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అయిలూరి జనార్ధన్ రెడ్డి గారు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, కపిలవాయి సత్యనారాయణ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం?

# ప్రయాణికుడికి ప్రాణాపాయం

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
పెట్రోల్ బంక్ యజమాని నిర్లక్ష్యం కారణంగా ఓ ప్రయాణికుడు ప్రాణాపాయం నుండి తప్పించుకున్న ఘటన మండల పరిధిలోని బీరోలు వద్ద చోటుచేసుకుంది. దమ్మాయిగూడెం నుండి బచ్చోడు వైపు వెళుతున్న నందిపాటి ఉపేందర్, బీరోలు సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు ప్రమాదానికి గురయ్యాడు. పెట్రోల్ అయిపోయిందని చెప్పుతూ బంక్ యజమాని రహదారిపై అడ్డంగా కట్టిన వైర్ స్పష్టంగా కనిపించకపోవడంతో, వెళ్తున్న ఉపేందర్ మెడకు అది బలంగా తగిలింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి అతన్ని సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన పూర్తిగా బంక్ యజమాని నిర్లక్ష్యం వల్లే జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.



రహదారిపై ప్రమాదకరం గా వైర్లు కట్టడం చట్టవిరుద్ధమని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యగా వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బంక్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే బంక్‌ను సీజ్ చేయాలని బాధితుడి కుటుంబ సభ్యులు నందిపాటి బూబమ్మ, అనిల్ డిమాండ్ చేశారు.

# ప్రతి కార్మిక వాడల్లో మేడే జెండా ఎగరాలి - సిఐటియు

ములకలపల్లి ఏప్రిల్ 28 జనం సాక్షి :
ప్రతి కార్మికవాడలో మేడే జెండా రెపరెపలాడాలని, మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించి అన్ని వర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. 12 గంటల విధానానికి స్వస్తి పలికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలని, కార్మికుల



హక్కుల సాధనకై కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసే కుట్ర ను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వర్క రుక్మధరావు, సంఘం అంజమ్మ, ఎస్కే మాస్తాన్, హలావత్ శివ,కారంపూడి సాయి రత్న, తేజవత్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో ఘనంగా 24వ ఆవిర్భావ దినోత్సవం

## ప్రగతి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్: మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్

**మర్రిగూడ, ఏప్రిల్ 27 (జనంసాక్షి )**

ఉద్యమాల పురిటిగడ్డ తెలంగాణలో ఆత్మగౌరవ జెండా ఎగిరిన చారిత్రాత్మక రోజును మర్రిగూడ మండల బిఆర్ ఎస్ శ్రేణులు ఆదివారం అత్యంత ఉద్వేగంగా, ఘనంగా నిర్వహించాయి. చరిత్రను మలుపుతిప్పిన రోజు అని మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27... తెలంగాణ రాష్ట్ర సాధన అసాధ్యం అని దేశం మొత్తం అనుకుంటున్న రోజుల్లో, "ఒక్కడుగా బయలుదేరిన ఉద్యమ రథసారథి కెసిఆర్ " జలదృశ్యం వద్ద గులాబీ జెండా ఎగురవేసి, కోట్లాది తెలంగాణ ప్రజల గుండెల్లో ఆశలు రేపిన రోజు. ఆనాటి ఆ చిన్న జెండా నేడు 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ప్రగతికి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిందని గుర్తు చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కెసిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. మండల సీనియర్ నాయకులు, యువజన, మహిళా, రైతు విభాగాల నాయకులు, కార్యకర్తలు



వందల సంఖ్యలో పాల్గొని "జై తెలంగాణ – జై కెసిఆర్ – జై బిఆర్ఎస్" నినాదాలతో మండల కేంద్రాన్ని మార్మోగించారు.

# రైతు బీమా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**బీబీనగర్ (జనంసాక్షి):**



మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన రైతు చిత్రల బస్వయ్య ఇటీవల మృతి చెందడంతో అతనికి రైతు బీమా పథకం ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును సోమవారం గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గ్రామానికి చెందిన న్యాల పట్ల వాణికి మంజూరైన 36వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పాటు జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ కృషితో చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి,న్యాలపట్ల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, రక్తని కృష్ణ,అంబటి చంద్రయ్య, బండారి వెంకటస్వామి, న్యాలపట్ల పాండు, అంబటి నగేష్, అంబటి మహేష్, కొమ్ము మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అనాజిపురం లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**మోత్కూరు ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఉప్పల యాదయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల సత్యనారాయణ, వల్లందాస్ సతీష్, కొల్లు వెంకన్న, చేకూరి వెంకన్న, నల్ల రామచంద్రు, చుక్క కిష్టయ్య, చింతకింది చంద్రమౌళి, భీమగాని అంజయ్య, చింతల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లేకుండా సత్వర పరిష్కారం చేయాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులకు ఆదేశం

శాఖకు 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, హౌసింగ్, సర్వే అండ్ ల్యాండ్ శాఖలకు ఒక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి



**చిలుకూరు,ఏప్రిల్ 27 (జనంసాక్షి):**

ప్రపంచ కార్మికుల పండుగ రోజు అయిన మే 1న మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించు కోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయం డి ఎన్ భవనంలో కస్తూరి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1881లో అమెరికా నడిబొడ్డున చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాల ర్పించి రక్తం చిందించి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను హరించి వేస్తూ 44 చట్టా లను, నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి 12 గంటలు పనిని పొడిగిస్తూ కార్మికుల శ్రమ ను దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మతతత్వ బిజెపి పార్టీని గద్దె దిగేవరకు పోరాడాలని అన్నారు. రాజకీయ పార్టీల పేరుతో సంఘాలను విడదీస్తూ వారి పబ్బం గడుపుతున్నారని కార్మికులం తా వారి కుట్రలను పసిగట్టి అన్ని సంఘాలు, సంఘటితమై తమ హక్కులు సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కె సాయిబెల్లి, కే వెంక టయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి చేపూరి కొండలు, చిలువేరు ఆంజనేయులు, తాళ్లూరి వెంకటయ్య, దొడ్డ నాగేశ్వరావు, కస్తూరి సత్యం, అలివేలు, పెద్ద మల్లయ్య, కొడారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు ఇవ్వాలి

## సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

**మోత్కూరు ఏప్రిల్ 27 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహీశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహీశీల్దార్ జ్యోతి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకటనర్సు మాట్లాడుతూ జిల్లా పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన "సమస్యలపై పోరుబాట"లో భాగంగా గ్రామాల్లో అనేక సమస్యలు గుర్తించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా పాటిమట్లలో ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న చల్లోని బావి, కుమ్మరి బావులకు రక్షణ గోడలు నిర్మించాలని, సదర్శపురం?పాటిమట్ల మధ్య బృందావన్ కాల్వపై కల్వర్ట్ నిర్మించాలని కోరారు. అలాగే స్మశానవాటికలో నీటి, విద్యుత్ సౌకర్యాలు కల్పించడంతో పాటు రైతు వేదికలో కనీస వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లనూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పడిన రాగిభావి గ్రామానికి సొంత భవనం నిర్మించడంతో పాటు రాగిభావి, పనకబండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు నిర్మించాలని, ముఖ్యంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రాజకీయాలకు అతీతంగా మంజూరు చేయాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, కూరపాటి రాములు, రాగిభావి ఉప సర్పంచ్ పానుగుల లక్ష్మి, టౌన్ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కెసిఆర్

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్

**పెన్ పహాడ్ ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సింగారెడ్డి పాలెం, దోసపహాడ్ గ్రామాల్లో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని ఆనాడు రాష్ట్రాన్ని సాధించడం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర సాధనకు కృషిచేసిన కెసిఆర్ 2014లో రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలపాటు అభివృద్ధి పరిపాలన చేశారని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పలాలను అందించిన రాష్ట్ర పితమహుడు కెసిఆర్ అన్నారు నేడు పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఇచ్చిన హామీలను మరిచిందని తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లపట్ల సైదమ్మ లింగయ్య, ఆయా గ్రామాల శాఖ అధ్యక్షులు పేర్ల లింగయ్య, ఎల్లావుల జగన్, మాజీ సర్పంచ్ షరీఫుద్దీన్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొమ్ము సైదులు, వార్డు సభ్యులు కొంచెం కవిత గంగయ్య, కళాంచర్ల నరసయ్య, శ్రీ నాయకులు వరికుప్పల రాములు, పేర్ల మల్లయ్య, కొండేటి సతీష్, రౌతు లింగారావు, తమ్మనబోయిన మాధవరావు, చెరువు సత్యనారాయణ, మున్న సుధీర్,పాల్వాయి శేఖర్, ఆది మల్ల సందీప్, ఎరకచర్ల సురేష్, కొమ్ము సైదులు, మున్న లింగయ్య, మున్న కృష్ణ, సైదులు, గుండాల లింగయ్య, పాల్వాయి చంటి, కొండ జక్కిరి, పచ్చిపాల గంగయ్య, జక్కుల మన్సూర్, జక్కుల మైసయ్య, తదితరులు పాల్గొన్నారు..

# మోత్కూర్‌లో జనగణన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం

మోత్కూరు ఏప్రిల్ 27 (జనం సాక్షి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న జనగణనలో భాగంగా ఇండ్ల జాబితా సేకరణకు నియమితులైన సిబ్బందికి మోత్కూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం శిక్షణ కార్యక్రమాలను తహసీల్దార్ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే ఎన్యుమరేటర్లు, పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించే సూపర్వైజర్లకు విధివిధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు మండలంలో మున్సిపాలిటీ పరిధిలో 36 మంది ఎన్యుమరేటర్లు, 7 మంది సూపర్వైజర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 38 మంది ఎన్యుమరేటర్లు, 8 మంది సూపర్వైజర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. ఈ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు జి. మల్లేశం, పి. సుధాకర్ శిక్షణ అందించనున్నారు. మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహించే సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ చార్జ్ ఆఫీసర్‌గా, గ్రామీణ ప్రాంతానికి తహసీల్దార్ జ్యోతి చార్జ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమాలు సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, ఇన్‌చార్జి ఎంఈఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# చోరీలతో హడలెత్తించిన దొంగ అరెస్టు

### తాళం వేసిన ఇండ్లే టార్గెట్

### బంగారం, వెండి అభరణాలు స్వాధీనం - ఎస్సై బైరు గోపి

**కారేపల్లి, ఏప్రిల్27(జనంసాక్షి) :**
కారేపల్లిలో చోరీలతో హడలెత్తిస్తున్న దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. తాళ్లం వేసిన ఇండ్లే టార్గెట్‌గా రాత్రి సమయంలో దొంగతానాలకు పాల్పడుతున్న వ్యక్తిని సీసీఎస్, కారేపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించి కారేపల్లి ఎస్సై బైరు గోపీ తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం ఖిల్లా బజార్‌కు చెందిన ఎండీ.మతీన్ ఆరు కేసులలో ప్రధాన నిందితుడు. కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మతీన్ పై మూడు దొంతనం కేసులు, మధిర, బోనకల్, పెద్దపల్లి జిల్లాలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు ఎస్సై తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి నిందితుడిని సోమవారం కారేపల్లి ఆటో స్టాండ్ వద్ద గుర్తించి అరెస్ట్ చేసి అతని వద్ద నుండి మూడు తులాల బంగారం, 20 తులాల వెండి అభరణాలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడునికి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# కారేపల్లిలో ఎరువుల దుకాణాల బంద్



**కారేపల్లి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
తెలంగాణ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్ అండ్ సీడ్ డీలర్ల సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపు లో భాగంగా సోమవారం సింగరేణి మండలంలో ఎరువుల దుకాణాలు బంద్ విజయవంతమైంది. ఎరువుల సరఫరాలో రవాణా చార్జీల భారం డీలర్లపై పడకుండా ప్రభుత్వమే భరించాలని, ఎరువుల కొనుగోలుకు లింకులు పెట్టవద్దని, వ్యవసాయ సీజన్‌కు సరిపడా ఎరువులను కొరత లేకుండా ప్రైవేట్ డీలర్లకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ డీలర్ల అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌తో మండలంలోని అన్ని దుకాణాలు బంద్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి డీలర్ల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధఅతం చేస్తామని అసోసియేషన్ మండల నాయకులు హెచ్చరించారు. ఈ బంద్‌కు రైతులు సైతం సంఘీబావం తెల్పారు. ఈ కార్యక్రమంలో డీలర్లు సురేందర్ మనియార్, రావూరి కిషన్‌రావు, భాగం నాగేశ్వరరావు, అజ్మీర నాగేశ్వరావు, అజ్మీర నరేన్, ముక్క సీతారాములు, కాటేపల్లి కార్తీక్, ఆంగోత్ వినోద్ కుమార్, గుగులోత్ మోహన్, గణేష్, రైతులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం అసమర్ధతతో డీజిల్ కొరత

### కిసాన్ ఖేత్ జిల్లా నాయకులు దారావత్ భద్రునాయక్

**కారేపల్లి, ఏప్రిల్27(జనంసాక్షి) :**



కేంద్రప్రభుత్వ అసమర్ధత, ముందు చూపు లేక పోవటంతో రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ కొరత వచ్చిందని కిసాన్ ఖేత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు దారావత్ భద్రునాయక్ విమర్శించారు. కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటలు కోతకు వచ్చిన దశలో యంత్రాలకు డీజిల్ అవసరమని ఈ సమయంలో అయిల్ కొరతతో కోత మిషన్లు నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజన్న పంటలు డీజిల్ కొరతతో లారీలు రాక రైతు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూచిన డీజిల్, పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి డీజిల్ కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బావిలో పడి బాలుడు మృతి



**కారేపల్లి, ఏప్రిల్27(జనంసాక్షి) :**
ప్రమాదావశాత్తు బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం పేరుపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. పేరుపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బచ్చలకూరి వెంకన్న-మంజుల దంపతుల కుమారుడైన బచ్చలకూరి దీపక్ శ్రీనాథ్(10) 5వ తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవులు కావటంతో అమ్మ మంజులతో కలిసి మేకలు కాయటానికి గ్రామ సమీపంలోకి వెళ్ళాడు. మేకలు కాస్తుండగా మంచి నీరు అవుతున్నాయని తల్లితో చెప్పటంతో బావి దగ్గరకు వద్దు నీకు ఈత రాదని ఇంటికి వెళ్ళుమని తల్లి చెప్పింది. బావి వద్ద దూరం నుండి నీళు తాగుతానని చెప్పిన దీపక్ శ్రీనాథ్ బావి వద్దకు వచ్చి నీళ్ల త్రాగే క్రమంలో జారి బావిలో పడి పోయాడు. నీళ్ల కోసం వెళ్లిన కొడుకు ఎంతకి రాక పోవటంతో బావి వద్దకు వచ్చిన తల్లికి కొడుకు శవమై కనిపించటంతో కేకలు వేసింది చుట్టు పక్కల వారు వచ్చి బాలుడిని బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి దీపక్ శ్రీనాథ్‌కు ఇద్దరు అక్కలు ఉన్నారు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఒక్కగా నొక్క కొడుకు బావి బలి తీసుకుందని తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు అక్కడి వారిని కలచి వేసింది.

# కారేపల్లి ఘనంగా బీఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం

**కారేపల్లి, ఏప్రిల్27 (జనంసాక్షి) :**



బీఆర్ఎస్ అవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. ఈసందర్బంగా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, మాజీ వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అగ్రహానికి గురై కూలీ పోయే దశకు వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాతా వెంకటేశ్వర్లు, జర్పుల హచ్చు, బానోత్ రాందాస్, జూంకీలాల్, భూక్యా చందునాయక్, సోమందుల నాగరాజు, జాలా సాంబ, పిల్లి వెంకటేశ్వర్లు, గంగరబోయిన సత్యం, మణిగొండ నాగేశ్వరరావు, మురళి, సూరపురెడ్డి తిరుపతిరెడ్డి, చింతల కృష్ణ,గుగులోత్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ జన్మదిన వేడుక

### సింగరేణి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

**కారేపల్లి, ఏప్రిల్27(జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంలో ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు సింగరేణి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఎంపీఓకు శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు సమిష్టిగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మండలంలో ఎంపీఓగా రవీంద్ర ప్రసాద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ప్రెస్ క్లబ్ సభ్యులు టీ మీడియా విలేకరి భాగం నాగేశ్వరరావు, సిటీ న్యూస్ ప్రతినిధి తోకల సతీష్, నిర్భయ వార్త విలేకరి ఆదర్ల నాగరాజు, ఖమ్మం టీవీ(తేజ) విలేకరి భయ్యా నాగేశ్వరావు తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణం కోసమే జోగు

### ఆలయ నిర్మాణ కర్త పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ

### భక్తులకు గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ

**పెన్ పహాడ్ ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**



మండల పరిధిలోని లింగాల గ్రామంలో నూతనంగా పునర్ రాతి నిర్మాణం చేపట్టిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసమే గ్రామస్తులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జోగు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆలయ నిర్మాణ కర్త, పురహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ తెలిపారు గత 11 వారాలుగా ప్రతి సోమవారం జోగు నిర్వహిస్తుండగా చివరివారం గ్రామంలో జోగు నిర్వహించి ఇంటింటికి వెళ్లి కానుకలను సేకరించి మాట్లాడారు జోగుకు ప్రతి ఒక్కరు సహకరించారని విరివిగా కానుకలను అందించారని తెలిపారు గ్రామంతో పాటు పక్క గ్రామమైన నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం, గరిడేపల్లి మండలం ఎర్రకుంట, వీరరాఘపురం గ్రామాల్లో కూడా జోగు నిర్వహించగా ఆయా గ్రామాల భక్తులు తమ కానుకలను అందించారని కానుకలను, విరాళాలను అందించిన దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఆదే విదంగా వారి కుటుంబాలకు శివుడి ఆశీస్సులు ఉంటాయని ఆశీర్వదించారు ఈ జోగు సోమవారంతో ముగిసినట్లు తెలిపారు ఆలయ నిర్మాణం జరుగుతోందని ఇంకా దాతలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు శివాలయంతో పాటు గ్రామ దేవతల ఆలయాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయని పూర్తయిన వెంటనే ఆలయాల్లో విగ్రహాల ప్రాణప్రతిస్టాపన ఘనంగా ఉంటుందని తెలిపారు జోగు పూర్తయిన సందర్భంగా నూతనంగా పునర్ నిర్మాణం చేపట్టిన ఆలయం వద్ద గ్రామస్తులకు భక్తులకు అన్న ప్రసాద వితరణను అందించారు అన్నప్రసాద వితరణకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి సుధాకర్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ అన్నప్రసాద వితరణను స్థానిక సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు, దాతలు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# ఇదే అదను... నిలువు దోపిడీ



### పెట్రోల్ లీటర్ 180, డీజిల్ 150 రూపాయలు

### రైతుకు అందని ఆయిల్ వ్యాపారస్తులకు ఎలా అందుతుంది?

**ములకలపల్లి ఏప్రిల్ 28 జనంసాక్షి :**
మండలంలో డీజిల్, పెట్రోల్ కొరత కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించి, వ్యాపారస్తులు రెచ్చిపోయి వేల లీటర్లు బ్లాక్ లో కొనుగోలు చేసి లీటర్ పెట్రోల్ 180 రూపాయలు, లీటర్ డీజిల్ 150 రూపాయలకు బహిరంగంగా ప్రధాన రోడ్లపై బాటిళ్లలో పోసి అమ్ముతున్న వైనం మండలంలోని జగన్నాధపురం లో కనిపిస్తుంది. ఈ అమ్మకాలకు అనుమతులు ఎక్కడవో తెలియదు. ప్రభుత్వ అధికారులు నిత్యం ఆ దారి వెంట వెళ్తున్న ఇదేం విచిత్రమో గాని ఏ శాఖ అధికారికి కూడా వారి కంట ఆ బ్లాక్ దందా కనపడదు . రైతులు క్యూలలో నుంచుంటే కనీసం ఐదు, పది లీటర్లు కూడా దొరకని ఈ టైంలో కూడా తెల్లారేసరికి వేల లీటర్లు వ్యాపారస్తులకు ఏవిధంగా దొరుకుతుంది.? దీని వెనక ఉన్నది ఎవరు? ఇంటి దొంగల పాత్ర లేకుండా ఇంత దందా నడుస్తుందంటే నమ్మశక్యంగా లేదు. అధికారులు ఎప్పటికైనా ఈ విషయంపై దృష్టి సారించి నిలువు దోపిడీ చేస్తున్న వ్యాపారస్తులను నిలువరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.